COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 10.9.2016

# బంద్‌ను జయప్రదం చేసిన ప్రజలకు అభినందనలు

రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోరుతూ అన్ని తరగతుల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్‌ను జయప్రదం చేసినందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్రకమిటీ అభినందనలు తెలుపుతుంది. ప్రజలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా ఈ బంద్‌కు సహకరించడం ద్వారా ప్రత్యేక హోదా కోసం ప్రజల ఆకాంక్షను ప్రతిబింబించారు. బంద్‌ను విచ్ఛిన్నం చేయాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను త్రిప్పికొట్టారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యేకహోదా ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ వామపక్షాలు, వైఎస్సార్ కాంగ్రెస్, ప్రత్యేకహోదా సాధన సమితి ఇతర అనేక ప్రజాసంఘాలు, సంస్థలు ఇచ్చిన పిలుపుపై ఈ రోజు బంద్ జయప్రదమైంది. సిపిఎం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి.వి.రాఘవులును ఏలూరులో అరెస్టు చేయగా, రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కేంద్రకమిటీ సభ్యులు ఎం.ఏ.గఫూర్‌లను విజయవాడలో అరెస్టు చేశారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సి.హెచ్.నర్సింగరావు, ఎం.కృష్ణమూర్తి, రాష్ట్రకమిటీ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, డి.రమాదేవి, కె.ధనలక్ష్మి తదితరులను వివిధ ప్రాంతాల్లో అరెస్టు చేశారు. వివిధ జిల్లాల్లో పెద్దయెత్తున వామపక్ష, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను అరెస్టులు చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిపక్షాలపై విరుచుకుపడడం కాకుండా ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ అన్ని పక్షాలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి ముందుకు రావాలని సిపిఎం కోరుతుంది. బంద్ సందర్భంగా అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది.

**అభివందనములతో...**

**జె.ప్రభాకర్**
ఆఫీసు కార్యదర్శి